క్లుప్తంగా

ఆలయ వార్షికోత్సవం

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్దిలో శ్రీ గాయత్రీ మాత ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, హోమం నిర్వహించా రు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి భక్తులకు అన్న దానం చేశారు. ఎంపీపీ శరత్‌రావు, సర్పంచ్ కిషన్‌రావు, ఎంపీటీసీ దుర్గవ్వ, మాజీ సర్పంచ్ కృష్ణ, నవీన్, పుట్ట చంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని చింతాల్‌ఠాణాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ రవిచందర్‌రావు, గ్రామస్తులు తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన రేగుల అనిల్‌కుమార్‌కు మంజూరైన రూ.22 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ మాసిరెడ్డి అవినాశ్ రెడ్డి అందజేశారు. ఇక్కడ ఏఎంసీ డైరెక్టర్ శ్యాగ దేవేందర్, నాయకులు రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, తదితరులున్నారు.

కమిటీ ఎన్నిక

ముస్తాబాద్: బీసీ యువజన సంఘం మండల శాఖ అడ్‌హక్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఇడుగురాళ్ల సురేశ్ మాట్లాడుతూ కమిటీ పర్యవేక్షకుడిగా చిగురు వెంకన్న, కన్వీనర్‌గా బాద నరేశ్, కో కన్వీనర్‌గా వరి వెంకట్, పిట్టల దేవేందర్, సభ్యులుగా కుమార్, మహేశ్, శేఖర్, శ్రీకర్ పలువురు నియామకయ్యారు. త్వరలోనే గ్రామ కమిటీలను నియమించి, మండల కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

బోయినపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీబంధు లబ్ధిదారులకు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం బీసీబంధు చెక్కులను పంపిణీ చేస్తారని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ ఆదివారం తెలిపారు.

సన్మానం

ఎల్లారెడ్డిపేట: మండల మైనార్టీ ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికై న మహమ్మద్ ఇర్ఫాన్ హుస్సేన్‌ను గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ శనివారం ఘనంగా సన్మానించారు. ఇర్ఫాన్ ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ శాలువా పూలమాలతో సత్కరించారు. మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో బొప్పాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత



యువతులకు సర్టిఫికెట్లు అందిస్తున్న సర్పంచ్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరంలో తెలంగాణ రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో యువతులకు వేసవి సెలవుల్లో గ్రామ పంచాయతీ సహకారంతో కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన 22 మంది యువతులకు సర్టిఫికెట్లు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉరడి రాంరెడ్డి, ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మేర కుల వృత్తిదారులకు అండగా ఉంటాం

ముస్తాబాద్: సమాజంలో కేవలం కులవృత్తిని నమ్ముకొని జీవించే మేర సామాజికవర్గానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు అన్నారు. మండలానికి చెందిన మేర సామాజికవర్గానికి చెందిన వారు గోపాల్ రావును ఆదివారం కలిశారు. మేర కులవృత్తిదారులకు బీసీ రుణాల్లో ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఎలాంటి పంటపొలాలు, ఆస్తులు లేకుండా మేర సామాజికవర్గం వారు దర్జీలుగానే నేటికీ కొనసాగుతున్నారన్నారు. వారికి మంత్రి కేటీఆర్ సహకారంతో బీసీబంధులో ప్రాధాన్యత కల్పించేలా కృషి చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, బీసీబంధు అందిస్తామని తెలిపారు.

వాహనాల తనిఖీ

కోనరావుపేట: మండలంలోని కొలనూర్‌లో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.

వేములవాడ రూరల్: మండలంలోని ఫాజుల్‌నగర్ గ్రామ శివారులో ఎస్సై మారుతి వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ ధరించాలని సూచించారు. సరైన పత్రాలు లేని పత్రాలు లేనివారికి జరిమానా విధించారు.

కమ్యూనిటీ హాల్‌తో ఖర్చులు ఆదా

- నీలోజిపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో పెళ్లిళ్లు, ఇతరత్రా శుభకార్యాలు
- ఆర్‌అండ్‌ఆర్ నిధులు రూ.50 లక్షలతో నిర్మాణం
- ప్రజలకు ఫంక్షన్ హాల్ ఖర్చుల ఆదా
- శ్రావణమాసంలో మళ్లీ శుభాకార్యాలు



నీలోజిపల్లిలోని కమ్యూనిటీ హాల్

బోయినపల్లి(చొప్పదండి): మిడ్‌మానేరులో ముంపునకు గురైన బోయినపల్లి మండలం నీలోజిపల్లి ఆర్అండ్ఆర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ కాలనీలోని అన్నివర్గాల ప్రజల శుభకార్యాలకు వేదికవుతోంది. సాధారణంగా రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన క మ్యూనిటీ హాళ్లు నిరుపయోగంగా ఉంటాయి. కానీ నీలోజిపల్లి ఆర్అండ్ఆర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో పెద్ద మొత్తంలో వివాహాలు, సారీ ఫంక్షన్లు, ఇతరత్రా అన్ని శుభకార్యాలు ఉచితంగా జరుగుతున్నాయి.

ఆర్అండ్ఆర్ నిధులతో నిర్మాణం

నీలోజిపల్లి గ్రామం ముంపుకు గురికావడంతో ప్రజలు ఆర్అండ్ కాలనీకి తరలిలారు. 2015లో అప్పటి సర్పంచ్ కూస రవీందర్ సామూహిక కమ్యూనిటీహాల్ ప్రాధాన్యం గూర్చి అప్పటి జిల్లా కలెక్టర్ నీతూకుమారి ప్రసాద్‌కు వివరించి రూ.50 లక్షల నిధుల మంజూరుకు కృషిచేశారు. ఆర్ అండ్‌బీ శాఖ పర్యవేక్షణలో కాలనీలో 2018 మే 30న కలెక్టర్ కృష్ణభాస్కర్ హయాంలో కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. సుమారు రెండెకరాల విస్తీర్ణంలో పది గుంటల స్థలంలో కమ్యూనిటీ హాల్ ఉంది. మిగతా స్థలం భోజనాలకు, ఇతరత్రా గ్రామ సమావేశాలకు ఉపయోగిస్తున్నారు.



కమ్యూనిటీ హాల్‌లో పెళ్లి సెట్టింగ్

పెద్ద మొత్తంలో వివాహాలు

కమ్యూనిటీ హాల్‌లో సుమారు ఐదేళ్లలో 80 నుంచి 90 వరకు వివాహాలు జరిగాయి. పలు సారీ ఫంక్షన్లు, నామకరణం, పుట్టు వెంట్రుకలు, తదితర శుభకార్యాలు నిర్వహించారు. ఫంక్షన్‌హాల్‌లో వివాహాలు జరుగుతుండగా సుమారు 500 వందల మంది వరకూ కూర్చునేందుకు సౌకర్యం ఉంది. హాల్ బయట ఒకేసారి సుమారు వెయ్యిమంది వరకు భోజనాలు చేయొచ్చని సర్పంచ్ కూస పద్మ తెలిపారు. వివాహాలు గణపతి, దుర్గాదేవి నవ రాత్రోత్సవాలు సైతం ఇక్కడ జరుగుతాయి.

ఖర్చుల ఆదా..

కమ్యూనిటీ హాల్‌లో జరిగే వివాహాలు, తదితర శుభకార్యాలకు సంబంధించి పెద్ద మొత్తంలో ఖర్చులు శుభాకార్యాలు చేసే నిర్వాహకులకు తప్పుతున్నాయి. కమర్షియల్ రెంట్ ఫంక్షన్ హాల్‌లో వివాహాలు తదితర ఫంక్షన్లకు రూ.40 నుంచి రూ.50 వేల వరకు చార్జ్ చేస్తారు. ఈ ఖర్చులన్నీ కాలనీవాసులకు తప్పుతున్నాయి. కమ్యూనిటీ హాల్‌లో కేవలం టెంట్ హస్, స్టేజీ డెకరేషన్‌కోసం ఖర్చు చేస్తున్నారు. నీలోజిపల్లి వాసులే కాకుండా కొదురుపాక, వెంకట్రావుపల్లి గ్రామాల వారు సైతం కమ్యూనిటీ హాల్‌లో వివిధ రకాల ఫంక్షన్లు జరుపుతున్నారు.

రూ.40 వేలు ఆదా



కాలనీలోని కమ్యూనిటీ హాల్‌తో పెద్ద మొత్తంలో ఫంక్షన్ హాల్ ఖర్చులు ఆదా అవుతున్నాయి. ఏ డాది క్రితం కమ్యూనిటీ హాల్‌లో నా వివాహం జరిగింది. కమ్యూనిటీహాల్‌తో రూ.40 వేల వరకు ఆదా అయ్యాయి.

– కుసుంబ మహేందర్, నీలోజిపల్లి

ఖర్చులు తప్పేందుకే..



ఇళ్లు, భూములు కోల్పోయిన ముంపు గ్రామంలో పెళ్లి చేయడం ఖర్చుతో కూడుకున్న పని. ముంపు గ్రామాల ప్రజలకు ఖర్చులు తగ్గించాలనే కమ్యూనిటీ హాల్ నిర్మించాం. ఇప్పుడు ప్రజలకు ఉపయోగకరంగా మారింది.

– కూస రవీందర్, మాజీ సర్పంచ్, నీలోజిపల్లి

ఆధునీకరిస్తున్నాం



మాజీ సర్పంచ్ రవీందర్ కృషితో అప్పటి కలెక్టర్ నీతూ కుమారి ప్రసాద్ ఆర్అండ్ ఆర్ నిధులు రూ.50 లక్షలు మంజూరు చేశారు. 2018లో కమ్యూనిటీహాల్ ప్రారంభంకాగా ఎన్నో శుభకార్యాలు జరిగా యి. కమ్యూనిటీహాల్ మరమ్మతు పనులు చేపట్టాం.

– కూస పద్మ, సర్పంచ్, నీలోజిపల్లి

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వీర్నపల్లి: మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై నవత ఆదేశాలతో ఏఎస్సై రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజలకు 100 కాల్‌పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

‘దేవయ్యపై చర్యలు తీసుకోవాలి’

కోనరావుపేట: అన్ని గ్రామాల సర్పంచులను అవమానపరుస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యపై తగిన చర్యలు తీసుకోవాలని మండల సర్పంచుల ఫోరం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మీ నర్సింహారావును ప్రకటించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసి శుభాకాంక్షలు తెలిపితే బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య చల్మెడ వర్గం మనుషులంటూ మాట్లాడుతున్నారని వాపోయారు. బీసీబంధు పథకంలో సర్పంచుల ప్రమేయం లేకుండానే లబ్ధిదారుల ఎంపిక చేశారన్నారు. ఎమ్మెల్యే, సర్పంచులకు మధ్య అగాధాన్ని సృష్టిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సర్పంచులు జిన్న అనిల్, కాదాస్ సంతోష్, కదిరె శ్రీనివాస్, శివంగాల సురేశ్ ఇస్లావత్ రాములునాయక్, మాలోత్ సూర్యా నాయక్, మంతెన సంతోష్ తదితరులు డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న సర్పంచులు

‘హరిత’ చెట్లపై గొడ్డలి వేటు

సిరిసిల్ల టౌన్: ఓ వైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారంలో మొక్కలు నాటుతుండగా సిరిసిల్లలో అధికారులు మాత్రం వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ చెట్లు నరికివేస్తున్నారు. పట్టణ సుందరీకరణ సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కల మొక్కలు నాటారు. అయితే విద్యుత్ తీగల కింద నాటవద్దన్న విషయాన్ని విస్మరించారు. ఏపుగా పెరిగి విద్యుత్ తీగలను తాకుతున్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకూడదన్న ఉద్దేశ్యంతో సెస్ ఆధ్వర్యంలో చెట్ల కొమ్మలను కొట్టేందుకు ఆదివారం పనులు చేపట్టారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో చెట్ల ఇలా మొదలు వరకు చెట్లను కొట్టేయడం విమర్శలకు తావిచ్చింది.



ఏఎంసీ డైరెక్టర్లకు సన్మానం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నికైన బండ సతీశ్, బొమ్మనవేని సత్యం, గంట బాలాగౌడ్‌లను ఆదివారం గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్ సన్మానించారు. సర్పంచ్ కొండపురం బాల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, గౌడసంఘం మండలాధ్యక్షుడు గంట కార్తీక్ గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిషన్, లక్ష్మణ్‌గౌడ్, ఎల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.



బాలాగౌడ్‌ను సన్మానిస్తున్న గోవర్ధన్ గౌడ్

తండాల అభివృద్ధికి కృషి

ఎల్లారెడ్డిపేట: మారుమూల గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడమే కాకుండా నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు అన్నారు. మండలంలోని బాకూర్‌పల్లి తండాలో శ్మశాన వాటిక, నర్సరీల వద్ద ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను ఆదివారం ప్రారంభించారు. మంత్రి కేటీఆర్ సహకారంతో నిధులు కేటాయించి తండాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఆజ్మీరా మంజుల,సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, సుభాశ్, బాల్‌రెడ్డి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలకు చెందిన పడిగె దేవయ్య ఇటీవల మస్కట్‌లో గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి మీతో మేము గల్ఫ్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డమీది సంపత్ స్పందించి రూ.10వేలు పంపించగా నగదుతో పాటు నిత్యావసర సరుకులను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అక్కెన పల్లి భాస్కర్ అందజేశారు. ఇక్కడ జహీర్, ఎల్లయ్య, నరేశ్, పర్శరాం, దేవయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బాల్‌రెడ్డి



యెల్ల బాల్‌రెడ్డి

ముస్తాబాద్: కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడిగా యెల్ల బాల్ రెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. బాల్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియామకమయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, తదితరులు బాల్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

తంగళ్లపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ప్రవీణ్ టోని



ప్రవీణ్ టోని

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జాలగం ప్రవీణ్ టోని రెండోసారి నియామకమయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ ఇన్‌చార్జి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ నియామకపత్రం అందజేశారు. టోని మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు

రుద్రంగి: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని రెండోరోజు చేపట్టారు. ఓటరుగా నమోదుకు, ఓటరు జాబితాలో సవరణకు బీఎల్వోలు దరఖాస్తులను స్వీకరించారు. వచ్చేనెల 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

తంగళ్లపల్లి: మండలంలోని బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా గౌరు రాకేశ్ ముదిరాజ్‌ను ఆదివారం రాష్ట్ర కో ఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ నియమించారు. ఈ మేరకు రాకేశ్‌కు జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో నియామకపత్రం అందజేశారు. విద్యార్థి నాయకులు జగన్, నితిన్, లక్ష్మణ్, రాజు, స్వామి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం చింతాల్‌ఠాణాకు చెందిన చేర్ల బాలకృష్ణ ఇటీవల దుబాయ్‌లో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అదుకోవాలన్నారు.పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, రాయమల్లు, చంద్రయ్య, గురువయ్య, కనుకయ్య, దేవరాజు, పర్శరాములు తదితరులున్నారు.

అంత్యక్రియలకు హాజరు

రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు దయ్యాల పెద్దొళ్ల నర్సయ్య శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం నర్సయ్య అంత్యక్రియల్లో డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ నాయకులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ధర్న మల్లేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

ముస్తాబాద్: ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కూర భిక్షపతి అన్నారు. ముస్తాబాద్‌లో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కన్యాకా పరమేశ్వరీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులందరి సహకారంతో మినీ ఫంక్షన్‌హాల్‌ను నిర్మించినట్లు తెలిపారు. రాబోయే చట్టసభల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు టికెట్లు ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోపాల్‌రావు, సర్పంచ్ సుమతి, ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రం, విజయ్‌కుమార్, రమేశ్, బండారి సత్తయ్య, శేఖర్, రమేశ్, శ్రీనివాస్, వెంకన్న, నగేశ్, శ్రీధర్, శ్రీకాంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న నాయకులు

ఇషా క్రీడోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): జిల్లాకేంద్రంలో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రీడోత్సవాల్లో మండలంలోని రాచర్ల గొల్లపల్లి, దుమాల క్రీడాకారులు సత్తాచాటారు. జిల్లాస్థాయిలో 16 టీంలు పాల్గొనగా త్రో బాల్‌లో గొల్లపల్లి విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి ట్రోఫీతో పాటు రూ.5 వేల నగదు బహుమతిని సొంతం చేసుకున్నారు. వాలీబాల్‌లో జిల్లాస్థాయిలో 30 టీంలు పాల్గొనగా దుమాల క్రీడాకారులు రాణించారు. దుమాల ఏ టీం ప్రథమ, బీ టీం నాలుగో బహుమతి సాధించారు. రెండు గ్రామాల క్రీడాకారులను జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్, సర్పంచులు పాశం సరోజన, కదిరె రజిత, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పీఈటీ అనిల్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు జబ్బర్, తదితరులు అభినందించారు.



‘ఎమ్మెల్యే రసమయి వ్యాఖ్యలు సరికాదు’

ఇల్లంతకుంట: అంకవైక్యం ఉంటే బతకవచ్చని, బుద్ధి వైకల్యం ఉంటేనే బతకడం కష్టమని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పసుల వెంకటి అన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లంతకుంటలో వికలాంగుల పింఛన్ల ధ్రువపత్రాల పంపిణీలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. అంకవైకల్యం తనకు పుట్టుకతో వచ్చిందని, ఎమ్మెల్యే అంగవైకల్యం కలవాడని మాట్లాడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే రసమయి నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, జమాల్, సంతోష్, రాజేశం, నరేశ్, మల్లేశం, స్వామి, సుధాకర్, సాయి, వర్మ, కృష్ణ, రాకేశ్, దాసు, బాబు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పసుల వెంకటి

గల్లా పట్టి.. ఇంటికి ఈడ్చుకెళ్లి



భర్త రాజును గల్లా పట్టి నిలదీస్తున్న అయిలవ్వ



రాజును తీసుకెళ్తున్న మామ

- మరొకరితో భర్త సహజీవనం.. భార్య ఆగ్రహం
- సిరిసిల్లకు వచ్చి అతన్ని పట్టుకెళ్లిన అత్తింటివారు
- సిరిసిల్లలో నామాపూర్ వడ్డెరుల హల్‌చల్
- కూతురు సారీ ఫంక్షన్‌కు రాలేదని ఆగ్రహం

సిరిసిల్ల: వాళ్లిద్దరూ భార్యభర్తలు. వారికి ఇద్దరు కూతుళ్లు. మనస్పర్ధలతో ఇద్దరు విడిపోయారు. ఇద్దరు పిల్లల్ని కూలి పనిచేస్తూ భార్య పోషిస్తుండగా.. భర్త మాత్రం సిరిసిల్లలో ఉంటున్నాడు. ఇటీవల వారి పెద్ద కూతురు నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ జరిగింది. ఆ వేడుకలకు రావాలని భార్య, కూతురు, పిల్లనిచ్చిన మామ అతన్ని బతిమిలాడారు. అయినా ఆ వేడుకకు అతను వెళ్లలేదు. ఎందుకిలా చేస్తున్నాడని ఆరా తీస్తే.. మరో మహిళతో సిరిసిల్లలో సహజీవనం చేస్తున్నాడని తెలిసింది. అంతే.. ముస్తాబాద్ మండలం నామాపూర్‌కు చెందిన అయిలవ్వ ఆగ్రహంతో ఊగిపోయింది. సిరిసిల్ల పాతబస్టాండులో ఆదివారం ఉదయం ఛాయ్ తాగేందుకు భర్త రాజు రావడంతో ఇంటికిరాకుండా ఇక్కడేం చేస్తున్నావ్... నేను... పిల్లలు ఏమైపోయినా ఫరవాలేదా ? అంటూ నిలదీసింది. నన్ను నువ్వే ఇంటి నుంచి వెళ్లగొట్టావ్ కదా.. అని రాజు అంటే.. నువ్వే మరోదానితో ఉంటూ.. నన్ను, పిల్లలను పట్టించుకోవడం లేదని అయిలవ్వ భర్త రాజు గల్లా పట్టుకుని సెల్‌ఫోన్ లాక్కుని, ద్విచక్రవాహనం కీ లాక్కుంది. అంతలోనే అయిలవ్వ తండ్రి వచ్చి.. అల్లుడు రాజును లాక్కుని కారులో నామాపూర్‌కు తీసుకెళ్లాడు. ఇటీవల తన మనవరాలు సారీ ఫంక్షన్ చేసినా రూ.70వేలు ఖర్చు చేశానని, నీ కూతురు ఫంక్షన్‌కు రాకుండా ఇక్కడ ఇంకో దానితో ఉంటున్నాడని అయిలమ్మ తండ్రి వాపోయాడు. మా కులంలో అల్లుడు రాజు మరో మహిళతో సహజీవనం సాగించడంపై పంచాయితీ పెట్టి తేల్చుతానంటూ కారులో తీసుకెళ్లారు.

ఆర్మీలో ఉద్యోగం సాధించిన యువకులకు సన్మానం

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని ఫాజుల్‌నగర్‌కు చెందిన ఇద్దరు యువకులు రక్షణ దళంలో ఇటీవల ఉద్యోగం సాధించగా వారిని ఘనంగా సన్మానించారు. ఆదివారం గ్రామానికి చెందిన మండల వైస్ ప్రెసిడెంట్ జక్కుల కవిత ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్, అస్సాం రైఫిల్‌లో గడ్డం వంశీ, రేపాక శివ ఉద్యోగం సాధించగా వారిని సత్కరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, వార్డుసభ్యులు నైరేశ్, సురేశ్, కుమార్, అనిల్, లక్ష్మణ్, పొన్నం మహేశ్, దండవేని అంజయ్య, కో ఆప్షన్ సభ్యుడు కొండవేని బుచ్చయ్య, కొండవేని తిరుపతి, మధు, మల్లవేని సురేశ్, అరుణ్‌కుమార్, ప్రసాద్, రమేశ్, కుమారస్వామి తదితరులున్నారు.



యువకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

నలుగురి రిమాండ్

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి శివారులోని కరీంనగర్ – సిరిసిల్ల రహదారిలో శనివారం అర్ధరాత్రి లారీ ఆపి సెల్‌ఫోన్, నగదు దోచుకున్నారని లారీ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. కరీంనగర్‌కు చెందిన గజ్జెల సుగుణాకర్, సయ్యద్ ముస్తఫా అలీ, శ్రీపతి వెంకటేశ్, కవ్వంపల్లి నిఖిల్‌ను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.